
జాతీయ తెలుగు దినపత్రిక
# తెహల్కా
ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 102 | మంగళవారం ,19 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## కేబీఆర్ పార్కు వద్ద చెట్ల నరికివేత 2

-సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు -పార్కు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు -కేబీఆర్ పార్కులో 1300 చెట్లను నరికేస్తున్నారని పిటిషన్




## ఆ ఇద్దరికీ మంత్రి పదవులు ఖాయం

# ఢిల్లీ కీలక మంత్రాంగం

●ఇప్పటికే మంత్రుల పని తీరు పైన హైకమాండ్ కు నివేదిక ●మంత్రివర్గ ప్రక్షాళన పార్టీ పదవులపైన కసరత్తు ఆశావాహులు ఢిల్లీ బాట! ●రేవంత్ ఆలోచన ప్రణాళికల మేరకే కేబినెట్ ప్రక్షాళన మంత్రులు అయ్యేదెవరు? ●ఢిల్లీపెద్దలను ప్రసన్నం చేసు కునేందుకు ఆశావహులు లాబీయింగ్!





తేహల్కా న్యూస్: అయిదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావటంతో తెలంగాణ లో మంత్రివర్గ ప్రక్షాళన పార్టీ పదవుల పైన కసరత్తు జరుగుతోంది. మంత్రివర్గ ప్రక్షాళన పార్టీ పదవులపైన కసరత్తు ఆశావాహులు ఢిల్లీ బాట దీంతో, పలువురు ఆశావాహులు ఢిల్లీ బాట పడుతున్నారు. మంత్రి పదవుల కోసం లాబీయింగ్ జరుగుతోంది. కాగా ప్రస్తుత కేబినెట్ లో ఇద్దరి పదవులు కోల్పోవటం ఖాయమని తెలుస్తోంది. అదే విధంగా ముగ్గురికి కొత్తగా ఛాన్స్ దక్కనుంది. దీంతో కేబినెట్ లో ఎవరికి అవకాశం 2లో..

## ధాన్యం కొనుగోలు విషయంలో

# రైతులు ఆందోళన చెందవద్దు



ధాన్యం కొనుగోలులో బాధ్యత మరిచిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తేహల్కా న్యూస్ : ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం బాధ్యత మరిచిందని తప్పు కేంద్రం వద్ద పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో ధాన్యం కేంద్రాన్ని మంత్రి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు జరుగుతున్న తీరును, రైతులకు డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అవుతున్న పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా మద్దతు 2లో..



## నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారు: ధర్మపురి అర్వింద్

-మహేశ్ గౌడ్‌ను అణగదొక్కాలనేది రేవంత్ కుట్ర అన్న అర్వింద్
-అందుకే నిజామాబాద్ జిల్లాను పట్టించుకోవడం లేదని ఆరోపణ
-కోమటిరెడ్డిని సీఎం చేయాలన్న అర్వింద్

తేహల్కా న్యూస్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించి ప్రజలకు 'పంగనామాలు' పెట్టారని మండిపడ్డారు. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కాలనే -2లో..

## మున్నూరు కాపులకు సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు

తేహల్కా న్యూస్ మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మున్నూరు కాపు సోదరులకు సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర బీసీ 2



## బండిభగీరథ్ తండ్రి తప్పు చేయనప్పుడు రాజీనామా ఎందుకు చేయాలి?

●బండి భగీరథ్ కేసులో తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు
●బీఆర్ఎస్ నేతలకు ఏ పని లేనట్టు బండి కుటుంబాన్ని టార్గెట్ చేయడం సరికాదు
●ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జైలుకువెళ్తే కేసీఆర్,కేటీఆర్ రాజీనామా చేశారా?

తేహల్కా న్యూస్ : తెలంగాణలో బండి భగీరథ్ కేసు విషయం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. రాజకీయంగా కూడా ఈ కేసులో ప్రకంపనలు సృష్టించింది. అయితే, ఈ కేసులో విషయమై తాజాగా తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బండి భగీరథ్ తండ్రి తప్పు చేయనప్పుడు రాజీనామా ఎందుకు చేయాలి? తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బండి భగీరథ్ తండ్రి ఎలాంటి తప్పు చేయలేదు. ఆయన తప్పుచేస్తే పార్టీ తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. మా మంత్రి తప్పు చేస్తే మాది బాధ్యత. ముందస్తు బెయిల్ తీసుకోవడం హక్కు. ఆయన పారిపోలేదు. బెయిల్ పెండింగ్‌లో ఉంది. అనంతరం, భగీరథ్ సరెండర్ అయ్యాడు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్తే కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. కోట్లు ఖర్చు చేసి భగీరథ్, ఆయన తండ్రికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు 2

## ఇకపైనే అసలు ఎండకాలం

## తెలుగు రాష్ట్రాలకు భారీ హెచ్చరికలు

-తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు
-7 జిల్లాలకు రెడ్ అలర్ట్!
-రెండురాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు
-తారాస్థాయికి వడగాలులు ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి
-తెలంగాణలో క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు
-2 నుండి 3 డిగ్రీలు పెరిగే అవకాశం
-ఏపీలోనూ తెలంగాణ తరహాలోనే వాతావరణ పరిస్థితులు




తేహల్కా న్యూస్ : ఏడాది వేసవికాలం మొదటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపించాయి. కొన్ని ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కాగా సాయంత్రం అవ్వగానే వాతావరణం చల్లబడి వర్షాలు కురిసేవి. కానీ రాబోయే రోజుల్లో మాత్రం సీన్ మారబోతుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి రెండు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు → 2లో..

## తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా గద్దె మోడల్ ఆవిష్కరణ



నెల రోజుల పాటు టీఆర్ఎస్ జెండా పండుగ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

తేహల్కా న్యూస్ :రాష్ట్రవ్యాప్తంగా ఒకే మోడల్ లో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా గద్దెలు నిర్మిస్తున్నామని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన స్టేటజనరల్ బాడీ సమావేశంలో జెండాగద్దెల మోడల్ -2లో..

## నల్గొండలో తీవ్ర విషాదం..

-అమెరికాలో రోడ్డు ప్రమాదంలో యువతి మృతి
-అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ యువతి మృతి
-మృతురాలు చెరువుగట్టు గ్రామానికి చెందిన గడ్డు నవ్య (24)గా గుర్తింపు
-ఎంఎస్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఘటన
-మృతదేహం ఇండియా తరలింపునకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చర్యలు



తేహల్కా న్యూస్ :ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన నల్గొండ జిల్లాకు చెందిన యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన గడ్డు నవ్య (24) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో ఆమె కుటుంబంలో, స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. నవ్య రెండున్నరేళ్ల క్రితం అమెరికాలో ఎంఎస్ చదివేందుకు వెళ్లారు. ఇటీవలే -2లో..

తెహల్కా
మంగళవారం ,19 మే, 2026

## మున్నూరు కాపులకు సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు.

ధర్మఘంట మే 18 కరీంనగర్ :మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మున్నూరు కాపు సోదరులకు సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం నగరంలోని ఇందిరా గార్డెన్స్ లో రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సామాజిక అభివృద్ధికి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పని చేయాలని సూచించారు.త్వరలోనే బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.బలహీన వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని,బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచే అంశం కోర్టుల వద్ద, కేంద్రం వద్ద పెండింగ్ లో ఉందని వెల్లడించారు.గత ప్రభుత్వంలో కుల సంఘాలకు స్థలాలు మాత్రమే కేటాయించారని,త్వరలోనే కుల భవనలకు నిధులు కేటాయించి జ్యోతిబాపులే ఆత్మగౌరవ భవనాలుగా పూర్తి చేస్తామన్నారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని మంత్రులు ఎమ్మెల్యేలు ముఖ్య నేతలు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ ,ఆరేపల్లి మోహన్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, కర్ర రాజశేఖర్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లు. మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కార్పొరేటర్లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా గద్దె మోడల్ ఆవిష్కరణ

మూడు ఫీట్ల ఎత్తు, రెండు ఫీట్ల వెడల్పుతో పార్టీ జెండా గద్దెలు నిర్మించాలని సూచించారు. పార్టీ జెండా గద్దె బేస్ ఒక ఫీట్ ఎత్తులో ఉంటుందని పైభాగం మరో రెండు ఫీట్ల ఎత్తులో ఉంటుందని తెలిపారు జెండా గద్దె బేస్ కు గ్రీన్ కలర్.. పై భాగంలో ఉండే జెండా గద్దె కు ఎల్లో కలర్, దాని మధ్యలో తెలంగాణ మ్యాప్ బ్లూ కలర్ లో ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ మ్యాప్ మధ్యలో ఇంగ్లీష్ అక్షరాల్లో టీఆర్ఎస్ అని రాయాలని సూచించారు జెండా గద్దె బేస్ గ్రీన్ కలర్ మధ్యలో తెలుగులో తెలంగాణ రక్షణ సేన అని రాయాలని సూచించారు పార్టీ జెండా కలర్ కోడ్స్ కూడా తాము ఇచ్చిన విధంగానే చూసుకోవాలని.. అప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా జెండాలన్నీ ఏకరూపంలో ఉంటాయని వెల్లడించారు ఈనెల 20వ తేదీ నుంచి జూన్ 20 వరకు జెండా పండుగను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## కేబీఆర్ పార్కు వద్ద చెట్ల నరికివేత...

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పార్కు పరిధిలో పర్యావరణపరంగా సున్నిత ప్రాంతంలో 25 నుంచి 30 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను కొట్టివేయవద్దని ఆదేశించింది. ఈ పనుల కోసం పార్కు పరిధిలో సుమారు 1,300 చెట్లు నరికేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. చెట్లు తొలగించడానికి ప్రణాళిక ఏమైనా ఉందా? చెట్లు తొలగించకుండా నిర్మాణం చేయవచ్చా? అని న్యాయస్థానం ప్రశ్నించింది. అలాంటి ప్రణాళిక ఏమీ లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రభుత్వమే చెట్లను తొలగిస్తోందని ఆరోపించారు. వాదనల అనంతరం ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది.

## నల్గొండలో తీవ్ర విషాదం.

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన నల్గొండ జిల్లాకు చెందిన యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన గడ్డు నవ్య (24) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో ఆమె కుటుంబంలో, స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. నవ్య రెండున్నరేళ్ల క్రితం అమెరికాలో ఎంఎస్ చదివేందుకు వెళ్లారు. ఇటీవలే చదువు పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) ముగ్గురు స్నేహితులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా, చికాగో సమీపంలో వారి వాహనాన్ని వెనుక నుంచి మరో కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కూతురి మరణవార్త తెలియగానే తల్లిదండ్రులు గడ్డు శ్రీనివాస్ రెడ్డి, శోభ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు సాయం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి, నవ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, తానా, ఆటా ప్రతినిధులతో మాట్లాడి సహకారం అందించాలని కోరారు.

# ఆ ఇద్దరికీ మంత్రి పదవులు ఖాయం,ఢిల్లీ కీలక మంత్రాంగం

మంత్రి పదవుల కోసం లాబీయింగ్ జరుగుతోంది. కాగా ప్రస్తుత కేబినెట్ లో ఇద్దరి పదవులు కోల్పోవటం ఖాయమని తెలుస్తోంది. అదే విధంగా ముగ్గురికి కొత్తగా ఛాన్స్ దక్కనుంది. దీంతో కేబినెట్ లో ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఇప్పుడు పార్టీలోఆసక్తిని పెంచుతోంది తెలంగాణలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు మొదలైంది. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తి కావస్తుండటం, క్యాబినెట్‌లో మూడు ఖాళీలు ఉండటం తో ఈసారి ఎలాగైనా మంత్రి పదవి దక్కించుకోవాలని ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న స్థానాలతో పాటు, పనితీరు ఆధారంగా కొందరిని మార్చే అవకాశం ఉందన్న ప్రచారం తో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.సీనియర్ ఎమ్మెల్యే లతో పాటు సామాజిక, ప్రాంతీయ సమీకరణాల రీత్యా అవకాశం వస్తుందని భావిస్తున్న నేతలు ఇప్పటికే ఢిల్లీలో మకాం వేశారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. ఈ విషయం తెలిసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హుటాహుటిన సాయంత్రమే ఢిల్లీకి చేరుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి తనకే అవకాశం కల్పించాలని గతంలో విన్నవించిన ఆయన మరోసారి తన ప్రయత్నాల ను ముమ్మరం చేసేందుకు హస్తిన బాట పట్టారు. వీరిద్దరితో పాటు మరికొందరు ఆశావహులు కొంతకాలంగా ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు లాబీయింగ్ మొదలుపెట్టారు ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహులు లాబీయింగ్ కాగా, ఇప్పటికే మంత్రుల పని తీరు పైన హైకమాండ్ కు నివేదిక అందాయి. బీసీ వర్గం నుంచి డిప్యూటీ సీఎంగా అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన పైన హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోనుంది. ఇక ప్రస్తుత కేబినెట్ లో ఒక మహిళా మంత్రితో పాటుగా మరో ఇద్దరు మంత్రులు పదవుల్లో కొనసాగటం పైనా చర్చలు సాగుతున్నాయి. అదే విధంగా కోదండరాం, విజయశాంతికి అవకాశం పైనా అంచనాలు వినిపిస్తున్నాయి. అదే విధంగా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ను కేబినెట్ లోకి తీసుకొని పొన్నంకు పీసీసీ పగ్గాలు ఇస్తారనే ప్రచారమూ సాగింది. రేవంత్ ఆలోచన ప్రణాళిక ల మేరకే కేబినెట్ ప్రక్షాళన? అయితే, ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచనలు ప్రణాళికల మేరకే కేబినెట్ ప్రక్షాళన ఉంటుందని చెబుతున్నారు.ఈ నెలాఖరు లోగా మంత్రివర్గ ప్రక్షాళన పార్టీ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి చేసి జూన్ 2న కొత్త పథకాలు హామీల అమలుతో పాలన వేగవంతం చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. దీంతో కేబినెట్ లో ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం బాధ్యత మరిచిందని తప్పు కేంద్రం వద్ద పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో ధాన్యం కేంద్రాన్ని మంత్రి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు జరుగుతున్న తీరును, రైతులకు డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అవుతున్న పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు విషయాన్ని పట్టించుకోవడంలేదని మంత్రి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో గడచిన మూడు పంటల ధాన్యాన్ని రైతుల వద్ద సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల వద్ద నిల్వ చేసిందని మంత్రి వివరించారు. ఎఫ్ సి ఐ ద్వారా బియ్యం సేకరణ చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం బాధ్యత మరిచి బియ్యం సేకరించక పోవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రైస్ మిల్లుల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు పేరుకు పోయాయని మంత్రి తెలిపారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలోని పరిస్థితిని వివరించి ఎఫ్ సి ఐ ద్వారా బియ్యం సేకరణ చేయించాల్సిన విషయం మరిచి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. దేశ ప్రధాని ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక మాట మాట్లాడలేదని మంత్రి ఆరోపించారు. బాధ్యతగా రైతుల వద్ద నుండి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సేకరిస్తుండగా బాధ్యత లేని బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రైతులెవరు ఆందోళన పడవద్దని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. కొనుగోలు పూర్తయిన తర్వాత మిల్లర్ల నుండి వచ్చే సమస్యలకు రైతులను బాధ్యులను చేయకుండా అధికారులు బాధ్యత తీసుకొని ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం దించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. మిల్లర్లు దాన్యం ఏ బి గ్రేడ్ విషయంలో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని ఇబ్బందులు పెడితే రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రోడ్డు పనులు పరిశీలించిన మంత్రి అడ్లూరి ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామం నుండి పెగడపల్లి మండలం కీచులాటపల్లి వరకు 8 కిలోమీటర్ల దూరం నిర్మిస్తున్న నూతన రోడ్డు పనులను మంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు. రూ. 11.21 కోట్లతో నిర్మిస్తున్న నూతన రోడ్డు ద్వారా ధర్మారం పెగడపల్లి మండలాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని మంత్రి తెలిపారు. నూతన రోడ్డుతో భూముల ధరలు సైతం పెరుగుతాయని మంత్రి అడ్లూరి తెలిపారు. రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించి సహకరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ రైతులను కోరారు.

# నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించి ప్రజలకు 'పంగనామాలు' పెట్టారని మండిపడ్డారు. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కాలనే కుట్రతోనే, ఆయన సొంత జిల్లా అయిన నిజామాబాద్‌కు రేవంత్ రెడ్డి మొండిచేయి చూపించారని ఆరోపించారు. జిల్లాకు ఇంత అన్యాయం జరుగుతుంటే మహేష్ కుమార్ గౌడ్ ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ తిరుగుతున్నారంటూ అరవింద్ ఘాటుగా ప్రశ్నించారు. నిజామాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్ ఇస్తామని నాడు హామీ ఇచ్చి, నేడు ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, దీనికి ప్రజలే త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్వింద్ విమర్శించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 162 కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం కేవలం రూ. 10 కోట్లు మాత్రమే కేటాయించిందని, కనీసం 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని వివరించారు. దేవుళ్ళకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా మోసం చేసిన రేవంత్ రెడ్డికి, ప్రజలను మోసం చేయడం ఒక లెక్కా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో ఈ డ్రైనేజీ పనులు ఎప్పటికీ పూర్తికావని ఆయన కుండబద్దలు కొట్టారు. బుల్లెట్ రైల్ కారిడార్, 'ఫ్యూచర్ సిటీ' వ్యవహారాల్లో కూడా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, గతంలో నగరాన్ని అప్‌గ్రేడ్ చేస్తానన్న కేసీఆర్‌నే నమ్మని ప్రజలు, ఇప్పుడు రేవంత్ రెడ్డి చెబుతున్న లేని ఫ్యూచర్ సిటీని అస్సలు నమ్మరని చురకలు అంటించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు, జాతీయ పరిణామాలపై అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2039 వరకు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాలేరని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే ప్రకటించారని, దీనర్థం దేశంలో ఇంకో పదేళ్ల పాటు బీజేపీ అధికారంలోనే ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నట్లేనని విశ్లేషించారు. రేవంత్ రెడ్డి మోసపూరిత రాజకీయ నాయకుడని... కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాంటి నిజాయతీ గల నాయకుడిని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమిస్తే బాగుంటుందని కాంగ్రెస్ అధిష్ఠానానికి అర్వింద్ సూచించారు.

# ఇకపైనే అసలు ఎండకాలం తెలుగు రాష్ట్రాలకు భారీ హెచ్చరికలు

ఏడాది వేసవికాలం మొదటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపించాయి. కొన్ని ప్రాంతాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కాగా సాయంత్రం అవ్వగానే వాతావరణం చల్లబడి వర్షాలు కురిసేవి. కానీ రాబోయే రోజుల్లో మాత్రం సీన్ మారబోతుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి రెండు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరతాయని, అలాగే వడగాలులు, ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తాయని తెలిపింది. తెలంగాణలో క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీలు పెరిగే అవకాశం రాబోయే రోజుల్లో తెలంగాణలో క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో 44 డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందిన ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. అలాగే ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఏపీలోనూ తెలంగాణ తరహాలోనే వాతావరణ పరిస్థితులు ఇక ఏపీలోనూ తెలంగాణ తరహాలోనే వాతావరణ పరిస్థితులు ఉండనున్నాయ ని వాతావరణశాఖ పేర్కొంది ఏపీలో మంగళవారం నుంచి రాబోయే వారం రోజుల పాటు అంటే ఈ నెల 24 వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఏకంగా 45 డిగ్రీలు దాటే అవకాశం చెప్పుకొచ్చింది. ఈ రోజులు దాదాపు 21 మండలాల్లో వేడిగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. శ్రీకాకుళం,విజయనగరం, మన్యం,ఎన్టీఆర్,గుంటూరు, బాపట్ల,పల్నాడు, మార్కాపురం,ప్రకాశం, నెల్లూరు,కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైఎస్సార్ కడప,తిరుపతి జిల్లాల్లో ఎండ ప్రభావం ఎక్కువగా ఉండి 42-44 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాలులు, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన.

# బండిభగీరథ్ తండ్రి తప్పు చేయనప్పుడు రాజీనామా ఎందుకు చేయాలి?

బీఆర్ఎస్ నేతలకు ఏ పని లేనట్టు బండి కుటుంబాన్ని టార్గెట్ చేయడం సరికాదు బీఆర్ఎస్ నేతలకు ఏ పని లేనట్టు బండి భగీరథ్ కుటుంబాన్ని టార్గెట్ చేయడం సరికాదు. ఆ కుటుంబంలో కేంద్ర మంత్రి ఉన్నాడని టార్గెట్ చేశారు. కాళేశ్వరం కేసులో బీఆర్ఎస్ వాళ్లు ముందుగానే కోర్టుకు ఎందుకు వెళ్లారు? ఈ కారు రేసింగ్ కేసులో కేటీఆర్ ముందస్తుగా కోర్టుకు వెళ్లలేదా? మీ బీఆర్ఎస్ హయాంలో మహిళలపై దాడులు ఎన్నో జరిగాయి. పబ్‌లో ఎంఐఎం నేత కొడుకు అత్యాచారం చేయలేదా? ఏం చేశారు. కొమురం భీం జిల్లాలో సామూహిక అత్యాచారం జరిగింది. గతంలో లంబాడా అమ్మాయి మీద కస్టోడియల్ డెత్ జరగలేదా? గతంలో మీ పాలనలో అత్యాచారాలు జరిగితే మరి కేసీఆర్ రాజీనామా చేశారా? కాళేశ్వరం, కారు రేసు కేసులో త్వరగా విచారణ జరిగేలా కాంగ్రెస్ నేతలు ఒత్తిడి తేవాలి. మోదీ సభ విజయంతో తెలంగాణ ప్రజల బీజేపీ వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం నమ్మొద్దు అని వ్యాఖ్యలు చేశారు.

# సైకిల్ పై ప్రభుత్వవిప్ ఎ మ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటన





యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:
యాదగిరిగుట్ట నుండి ఆలేరు వర కు సైకిల్ పై ప్రయాణించిన తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. పెట్రోల్,డీజిల్ ధరలురోజు రోజుకు పెరుగుతుండటంతో పేద,సామా న్య ప్రజలపై తీవ్రభారం పడుతోంద ని ఈ సందర్భంగా ఆవేద న వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వ హయాం లో సామాన్య ప్రజలు మళ్లీ సైకిళ్ల పై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అనంతరం వంగపల్లి మీదుగా ప్ర యాణిస్తూ అక్కడి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని సందర్శించి వడ్లకొ నుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ధాన్యం కొనుగోలు పా రదర్శకంగా,వేగవంతంగా జరిగే లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజకు సరైనధర అందేలా ప్రభుత్వం కట్టు బడి ఉండాలని,కొనుగోలు కేంద్రా ల్లో లారీలు,తూకం,హమాలీలు వంటి సౌకర్యాలు సమయానికి అందుబాటులో ఉంచాలని అధికా రులను ఆదేశించారు.రైతులకు ఇ బ్బందులు కలిగితే సంబంధితఅధి కారులపై చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కా ర్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# జడల యషిల్ గౌడ్ ఫౌండేషన్ ఆ ధ్వర్యంలో విజ్ఞాన్ విద్యార్థికి 1లక్ష రూపాయలు నగదు ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:
ఇటీవల విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా టా ప్ ర్యాంకు భువనగిరి పట్టణంలో ని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థి సారా సాయి మాధవ్ 581/600 సాధించారు.వారి ఉన్నత చదువు ల కొరకు యాదాద్రి భువనగిరి జిల్లా చెందిన జడల యషిల్ గౌడ్ (జె వై జి )ఫౌండేషన్ చైర్మన్ జడల యషిల్ గౌడ్ ఇంటర్మీడియట్ చదు వుకై పూర్తి బాధ్యత తీసుకున్నట్లు మరియు ముందస్తుగా నగదు 1లక్ష రూ ఆర్థిక సహాయం జిల్లా మాజీ గ్రంథాలయ



చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ చేతుల మీదుగా వారి తండ్రి సారా మల్లేశం గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... భవిష్యత్తు చదువులకై పూర్తి సహా య సహకారాలు అందజేస్తానని భవిష్యత్తులో మంచిగా చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి తండ్రి సార మల్లేష్ గౌడ్ మా ట్లాడుతూ నా కుమారుడి చదువు కై ఆర్థిక సహాయం అందజేస్తున్న జడల యషిల్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ డా.పగిడాల జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# ఓయో రూమ్ వీడియోలతో ప్రభుత్వ అధికారికి మహిళ వేధింపులు

తెహల్కా హైదరాబాద్:
నగరంలోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ప్రభుత్వ ఉన్నతాధికారి హనీ ట్రాప్ కావడం సంచలనం సృష్టిస్తోంది. ఓయో రూమ్‌లో రికార్డు చేసిన ప్రైవేట్ ఫోటోలు, వీడియోలను చూపిస్తూ ఒక మహిళ సదరు అధికారిని గత మూడేళ్లుగా బ్లాక్‌మెయిల్ చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేసింది. చివరకు బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో ఈ ముఠా భాగోతం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఖైరతాబాద్ రేషన్ సర్కిల్ కార్యాలయంలో పని చేస్తున్న ఒక ప్రభుత్వ ఉన్నతాధికారికి గతంలో ఒక మహిళతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో వారిద్దరూ




కలిసి ఒక ఓయో హోటల్ గదికి వెళ్లారు. అయితే, ఆ సమయంలో సదరు మహిళ అధికారికి తెలియకుండా వారిద్దరి ప్రైవేట్ ఫోటోలను, వీడియోలను మొబైల్‌లో రికార్డు చేసింది. ఆ వీడియోలను ఆసరాగా చేసుకుని సదరు మహిళ అసలు రంగు బయటపెట్టింది. డబ్బులు ఇవ్వాలని లేదంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించడం మొదలు పెట్టింది. అలా గత మూడేళ్లుగా ఆమె సదరు అధికారి నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తూ, మానసికంగా తీవ్ర వేధింపులకు గురిచేసింది. ఇక భరించలేకపోయిన ఖైరతాబాద్ రేషన్ సర్కిల్ అధికారి చివరకు పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించారు. తనను బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు గుంజుతున్న మహిళపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితురాలైన మహిళపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

# ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ మహిళలు తయారు చేసిన మునుగ టీ ని ప్రారంభించిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆగ్రోప్రాసెసింగ్ సెంట ర్ (మహిళలు) తయారు చేసిన మునుగ టీ ని ఘనంగా ప్రారంభిం చడం జరిగింది. మహిళలు వారు చేసిన టీ ఉత్పత్తుల గురించి తెలు కొని ఇలాంటి కొత్త తరహా ఆలోచ లనతో ముందుకి సాగుతూ వారి జీవన ప్రమాణాలని మెరుగుపర్చు కోవాలనిదానికి ప్రభుత్వం తరుపు న సహకారం కూడా ఇస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్



అనురా గ్ జయంతి,అదనపుకలెక్టర్ వెంకా రెడ్డి,భాస్కర్ రావు,నాగిరెడ్డి,రమ ణా



రెడ్డి,మాధవి,జిల్లా అధికారు లు పత్రిక విలేకరులు ప్రాసెసింగ్ యూనిట్ సభ్యులు,రైతులు పాల్గొ న్నారు.

# వివిధ సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి




యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి,వివిధప్రాంతా ల ప్రజల నుండి వచ్చిన 51అర్జీల ను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎ ప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీ లించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 32,హౌ సింగ్ 5,జిల్లా సంక్షేమ శాఖ 3,ము న్సిపాలిటీ 2,సర్వే ల్యాండ్ 2, గ్రా మీణ అభివృద్ధి 2,పంచాయతీ, ఎ క్సైజ్,ఇరిగేషన్,చేనేత జౌళి,జిల్లా పరిషత్ శాఖలకు ఒక్కటి చొప్పు న వచ్చాయని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధి త శాఖల అధికారులతో సమీక్షి స్తూ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదే శించారు.స్టేట్ ప్రజావాణిలో వచ్చి న దరఖాస్తులను కూడా క్షేత్రస్థా యిలో పరిశీలించి సమస్యలు పరి ష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జడ్పీ సీఈవో శోభారాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వీహెచ్ ను సత్కరించిన మామిడి కృష్ణ కుమార్



తెహల్కా హైదరాబాద్:
రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ సలహాదారుడిగా వి హనుమంతరావుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వీహెచ్ ను రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మామిడి కృష్ణ కుమార్ శాలువాతో సత్కరించి అభినందించారు. విహెచ్ ను ప్రభుత్వ సలహాదారు నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞులు తెలిపారు.

## మిషన్ భగీరథ నూతన పైపులైను పనులు ప్రారంభించిన

# కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.



యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:
22వ వార్డు పరిధిలోని న్యూ రామ్ నగర్లో నూతనంగా ఇండ్ల నిర్మాణం అయిన ప్రాంతంలో గత కొన్ని సం వత్సరాల నుండి మిషన్ భగీరథ పైపు లైను లేదని గత వారం ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ప నులను ప్రారంభించాలని సంబం ధిత అధికారులను ఆదేశించడం జరిగింది.ఇట్టి పనులను ఈరోజు మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంక టేశ్వర్లు ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశానుసారం పట్టణం లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,స్థా నికులు చల్ల కిషోర్,పుల్ల శివ,భుష పక బిక్షపతి,జాలిగం శివ,శివతేజ శ్రీనివాస్ చారి,దినేష్,సంతోష్, సి బ్బంది కృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

# కేరళం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వీడీ సతీశన్




తెహల్కా హైదరాబాద్:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది.

# సేవాదళ్ కమిటీ కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

(జనగామ మే 18 తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి )

జనగామ జిల్లా డీసీసీ కార్యాలయంలో జిల్లా సేవాదళ్ కమిటీ నిర్మాణం కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ మరియు సేవాభావంతో పనిచేసే యువత ముందుకు వచ్చి సేవాదళ్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సేవాదళ్ అనేది కేవలం ఒక విభాగం మాత్రమే కాకుండా, కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసే సైనిక దళమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సేవాదళ్ కార్యకర్తలపై ఉంటుందని తెలిపారు. అలాగే మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో



కష్టపడుతున్నారని, వారి సూచనల మేరకు పార్టీ నిర్మాణంలో మరియు కార్యకలాపాల్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పారుపల్లి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గుగులోతు కిషన్, నియోజకవర్గ ఇంచార్జి బీర్రు సత్యనారాయణ, జనగామ బ్లాక్ అధ్యక్షులు లింగాల వెంకట్ రెడ్డి, నర్మెట్ట మండల అధ్యక్షులు మంకెన మోహన్ రెడ్డి, శివరాత్రి పర్శ రాములు, పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది

– ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,మే 18,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

బాధిత తల్లిదండ్రులు అశోక్,భాగ్య కు ఆరు లక్షల రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి.చంపాపేట్ డివిజన్ పరిధిలోని కటికొని కుంట నందు నివాసం ఉండే అశోక్,భాగ్య కుమారుడు అద్వైత్ పుట్టినప్పటి నుండి చెవులు వినపడక మరియు మాటలు రాకుండా పుట్టడం జరిగింది.ప్రస్తుతం వయస్సు పెరుగుతున్న నేపథ్యంలో వారి యొక్క తల్లిదండ్రులు అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారి కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే



స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 6,00,000(ఆరు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంతో మాకు ఎంతో తృప్తి లభిస్తుందని అన్నారు.నా 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎంతోమంది పేద ప్రజలకు మా యొక్క సేవలు అందించడం జరిగింది. అనంతరం బాధితులు మాట్లాడుతూ మా యొక్క చిన్నారి ఆరోగ్య విషయంలో సుధీర్ రెడ్డి ఎంతో చొరవ తీసుకొని మాతో వచ్చి మా కుమారునికి చెక్కు ఇప్పించడం మాకు ఎంతో సంతోషకరం అని అన్నారు వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బారాస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్,సుభాష్,విజయ్,గోవింద్, సీనియర్ బారాస నాయకులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలకు నీళ్ళతొట్లు ఉచిత పంపిణీ

–కుక్కలు కరవడాన్ని ప్రకృతి ఆగ్రహంగా పరిగణించి ఉపశమన చర్యలు చేపట్టాలి... భావన శ్రీనివాస్.

ఎల్.బి.నగర్,మే18,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

వేసవిలో కుక్కల దాహం తీర్చితే కరుస్తాయనే భయం లేదు, ప్రకృతి ఆగ్రహించకుండా జాగృతి అభ్యుదయ సంఘం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం... బి.ఎన్.రెడ్డి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి 17/05/26.మల్కాజ్ గిరి మునిసిపల్ కార్పొరేషన్ వారు రూపొందించిన సిమెంట్ డాగ్ బౌల్స్ ను జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ అధ్యక్షతన ఎల్.బి.నగర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేయడమైనది.
తేది:19/04/26న శ్రీ వెంకటేశ్వర కాలని గణేష్ మండపం, 26/04/26న హుడాసాయి నగర్ కమ్యూనిటీ హాల్, 17/05/26న నాగోల్ కమ్యూనిటీ హాల్ మరియు సాహెబ్ నగర్ డివిజన్ నాగిరెడ్డి కాలనీలు వేదికలుగా పంపిణీ చేయడమైనది. గత రాత్రి నాగిరెడ్డి కాలనీలో చేసిన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఎన్.రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ కుక్కలు సహజంగా విశ్వాస జంతువులని, సృష్టి లోని ప్రతి జీవి కనీస అవసరం ఐన నీరు, ఆహారం అందిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత మనుషులదే



అని, ప్రకృతిలో భాగమైన కుక్కలకు దాహం వేసిన సందర్భాల్లో నీళ్ళు దొరకక అసహనంతో ఆగ్రహానికి గురై మనుషులను కరవడం జరుగుతుందని, అవి కరవకుండా ఉండేందుకు నీళ్ళతొట్లు పంపిణీ హర్షణీయం అని, బౌల్స్ తీసుకున్న ప్రతి ఒక్కరూ వాటిని ఇంటి బయట ఉంచి ప్రతి నిత్యం నీళ్ళు పోయాలని, అలా చేయడం వలన వీధి కుక్కలు సైతం మనుషులకు మచ్చిక అవుతాయని, అవి కరుస్తాయనే భయం ఉండదని అన్నారు.కుక్కలను కాలభైరవుడిగా, గౌరీ దేవిగా కొలుస్తామని, దుర్గాదేవికి సింహం, అయ్యప్ప స్వామికి పులి, కుమార స్వామికి నెమలి, యముడికి దున్నపోతు, శివుడికి నందిగా ఎద్దు, వెంకటేశ్వర స్వామికి గరుత్మంతుడుగా గద్ద, సూర్యునికి గుర్రాలు ఇలా మనం భగవంతునిగా కొలిచే ప్రతి దేవుడికి ఆయా జంతువులు, పక్షులు వాహనాలుగా ప్రకటిస్తూ ప్రకృతిలోని జీవులతో మనిషి అనుబంధాన్ని విడదీయలేమనే సంకేతాన్ని మన పూర్వీకులు చక్కగా మనకు అందించి ఉన్నారని, దానినే ఇప్పుడు సైన్స్ పరిభాషలో “బయోడైవర్సిటీ” అని శాస్త్రవేత్తలు పరిశోధనలు ద్వారా నిర్ధారణ చేసి కాపాడుకోవాలంటూ ప్రభుత్వ చట్టాలు కూడా చేసి ఉన్నాయని, కుక్కలు కరవడాన్ని ప్రకృతి ఆగ్రహంగా గుర్తించి కాపాడుకునే చర్యలు చేపట్టాలని జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్ అన్నారు. పంపిణీ కార్యక్రమాల్లో గోపాల్ దాస్ రాము, శ్రీ వెంకటేశ్వర కాలని అధ్యక్షులు రాంబాబు గౌడ్, ద్వారకామయి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సునీల్, సతీష్, నాగోల్ వివేకానంద ట్రస్ట్ శ్రీనివాసులు, నాగిరెడ్డి కాలని ప్రతినిధులు పూల్ సింగ్, గూడూరు వెంకటేష్ గౌడ్, కె.సోమయాజులు, పద్మావతి, వెంకటేష్, రఘునాథ్ యాదవ్, సాహెబ్ నగర్ డివిజన్ కాలనీల ప్రతినిధులు నందిరాజు లక్ష్మీనారాయణ, మనోజ్ గౌరిశెట్టి, భవాని సరస్వతి,నాగేందర్, ప్రశాంత్ గౌడ్, శశికాంత్, డాక్టర్ రాము,ఆంజనేయులు, నందకిషోర్, సూర్యానాయక్, కిరణ్, దయాకర్, చంద్రకాంత్,దయాకర్ ముదిరాజ్, రాంబాబు నాయక్, జాగృతి ప్రతినిధులు శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వరావు శృంగవరపు శ్రీనివాస్,శరత్ నలమాార, ఆనబత్తుల సత్యనారాయణ,బాలాజి, కె.వి.రమణయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్న జనగామ డిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

(జనగామ మే 18 తేహల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)

జనగామ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లా కలెక్టర్ గారిపై కొందరు పైరవీకారులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. వారి స్వంత ప్రయోజనాలు నెరవేరకపోవడంతో కొందరు వ్యక్తులు కలెక్టర్ పని తీరు పట్ల కావాలనే విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పారదర్శకంగా పనిచేస్తున్న సమయంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ మరియు ముఖ్య నాయకులు జిల్లా కలెక్టర్ కోరినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలు ఎలాంటి రాజకీయ, పైరవీ జోక్యం లేకుండా ప్రజలకు అందే విధంగా చర్యలు కొనసాగించాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు.



ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మరియు మార్కెట్ ఛైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచె రాములు,డీసీసీ ఉపాధ్యక్షులు ఉడత రవి యాదవ్,జనరల్ సెక్రటరీ జిల్లెల్ల సిద్దారెడ్డి,ఎండి అన్వర్,జమాల్ షరీఫ్,నర్మెట్ట మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ నారాయణ,సీనియర్ నాయకులు చింతకింది మల్లేష్,జాయ మల్లేష్ , కర్రె రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఈ సమాజానికి ఏమైంది

–డా విజయకుమార్ జాతీయ అవార్డు గ్రహీత

నేటి సమాజం లో అధికారం లో ఉన్న రాజకీయ నేతల పిల్లలు ఆగర్భ శ్రీమంతులైన వారి పిల్లలు పారిశ్రామిక వాణిజ్య వ్యాపార వేత్తల వారసులు అనేక అసాంఘిక కార్యక్రమాలు చేస్తూ తమ జీవితాలను బ్రాస్తిపట్టించుకోవడమే గాక చివరి మెట్టునుండి ఆఖరి మెట్టు చేరుకునే ప్రయత్నం లో భాగంగా అనేక వ్యయ ప్రయాసలకోర్చి ఒక్కొక్క మెట్టు దాటుతూ వారు ఆశించిన ఊహించిన స్థాయికి వచ్చిన వస్తున్న నేపథ్యంలో సదర్ వ్యక్తుల పుత్రులను కట్టడి చేయక సంపూర్ణ ఆర్థిక భౌతిక భావ స్వేచ్ఛ నివ్వడం వారికి వారి వ్యక్తిత్వ హననాని కి పునాదులు వేస్తున్న వారు కూడా వారి వారి తల్లి తల్లిదండ్రులు అనే భావన సమాజం లో మాట్లాడుకుంటున్న సందర్భం ఈనాడు తమ ఆర్థిక సామాజిక రాజకీయ ఎదుగుదల గురించే ఎత్తులు పైఎత్తులు వేస్తూ జన సమూహం లో అనేక జిమ్మిక్కులు చేస్తూ తమ ఉనికిని స్తానాన్ని పదిలం చేసుకునే ప్రయత్నం లో తమ వారసులు ఏం చేస్తున్నారో, చేయకూడదో పట్టించుకుని వారిని నాగరికులుగా సాంప్రదాయ వ్యక్తులు గా ఎదిగించక పోవడం దారుణం శోచనీయం అడ్డు అదుపు లేని ఆర్థిక అధికార స్వేచ తో అనేక అనాగరిక అసాంఘిక శక్తుల ప్రభావం తో మాదక ద్రవ్యాల,మందు విందులక్ బానిసలై తాము చేస్తున్నది మంచో చెడో తెలియని స్థితిలో ఆడపిల్లల తో శారీరక సంబంధాలు పెట్టుకొని తమ కామ ప్రేమ లలో మునిగిపోతూ తమ కుటుంబీకుల పరువును బజార్కిడుస్తున్న వైనం మనం చూస్తున్నాం

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కూడా అనేక రంగాల్లో విచ్చలవిడి తనం తో తన విశ్వరూపం విడలిస్తున్నది అందులో భాగమే పోర్న్ వీడియోలు సెక్స్ సినిమాలు బ్లూ ఫిల్మ్ తయారీలు టీనేజర్స్ ను వ్యభిచారులుగా మారేందుకు అన్ని అవకాశాలు కల్పిస్తున్న కాలం . పిల్లలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం సాంస్కృతిక ఇతిహాసాలు నాగరికత ఉమ్మడి కుటుంబం బ్రహ్మ చర్యము వల్ల కలిగే మంచి గురించి స్పృహను కలిగించే బుక్స్ కథలు సినిమాలు దృశ్య శ్రవణ నాటక నవలలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అది చేయాల్సింది ప్రభుత్వం పాలకులు పోషకులు ఉమ్మడిగా భాద్యతగా ఆర్థిక అందలం కోసం విచ్చల విడిగా మందు మద్యం మాదక ద్రవ్యాల అమ్మకాలను ప్రోత్సహిస్తూ విధి విధానాలకు నియమ నిబంధనల కు విరుద్ధంగా ఆ యా సంస్థల (బార్లు పబ్బులు లాడ్జీలు గెస్ట్ హౌస్ లలో టీనేజర్స్ కి ప్రవేశాలు అన్ని రకాల మత్తు పదార్థాలను అందు బాటులో ఉంచడం)ను 24/7 సేవలు అందిస్తున్నా వాటిపై ఎలాంటి చట్టపర మైన చర్యలు లేకపోగా అసాంఘిక అనారిగ ఆటపాటలతో మద్యం మత్తులో దొరికిన బడా బాబుల ,బడా బాబుల పిల్లల నుండి పెద్ద మొత్తం లో ఆవ్యమ్యాలు వసూలు చేస్తున్నట్టుగా సమాచారం ఉంది కట్టడి చేయాల్సిన వారే డబ్బులకు ఆశపడి కళ్ళుమూసుకుని చూస్తుంటే సదర్ నేర ప్రవృత్తి పెరుగుతుందే గానీ తరగదు గదా ఒకప్పుడు మహిళలు శీలం అంటే ప్రాణం తో సమానంగా భావించే వారు తమ సౌందర్యాన్ని కనిపించకుండా బట్టలతో కప్పు కూనే వారు తద్వారా పురుషుల కళ్ళు తమ మీద పడ్డా శారీరక సంబంధం కోసం ఆలోచనలను రాకుండా మరి ఇప్పటి ఆడపిల్లల లకు తాము ఏ రకమైన బట్టలు వేసుకుంటున్నామో దాని వల్ల వచ్చే అనర్థాలు ఏమో తెలియత్లేదు బట్టలే గాక మగ పిల్లలతో సమంగా అర్ధ రాత్రులు (రాత్రంతా) తమ ఇల్లు తల్లి తల్లిదండ్రులకుదూరంగ తెలియకుండా ) పబ్బుల్ల్ బార్లు గెస్ట్ హౌస్ ఫామ్ హౌస్ లో వెళ్లి తమ లైంగిక సంబంధం కోర్కెలను తీర్చుకోవడం సర్వసాధారణం అయింది

కొందరు అంతవరకే సర్దుకుంటూ బతికేస్తే మరి కొందరు మాత్రం తమకు నచ్చిన వారు ఆర్థికంగా రాజకీయంగా బలిసిన వారి నుండి డబ్బులను లాగే ప్రయత్నాలు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం బహుళ ప్రచారం లో కూడా ఉంది అందుకు ఎన్నో మీడియా కథనాలు ఉన్నాయి వస్తూనే ఉన్నాయి

ప్రత్యేకంగా ఇక్కడ ఒక విషయమై ఆలోచించాలి సమాజం ప్రభుత్వం పాలకులు రాజకీయ ప్రబుద్ధులు హక్కుల సాధన సురులు

బండి భగీరథుడు విషయం లో మీడియా కథనాల వల్ల తెలిసిన విషయం అమ్మాయిఅమ్మాయి తల్లి తల్లిదండ్రులు భగీరథుడు తో కలిసి అన్ని పుణ్య క్షేత్రాలు గుళ్ళు గోపురాలు తిరిగి నారు అని అంటే అందరూ తమ ఇష్టప్రకరమే తిరిగారు అనే అర్థం కదా ఎన్నో రోజులు అందరూ కలిసి ఆనందంగా పుణ్య క్షేత్రాల పేరుతో పర్యటన చేసి హాయిగా ఉన్నారు

మరి ఎక్కడ చెడింది నేను మైనర్ను నన్ను బలవంతంగా మానసిక శారీరక లైంగిక వేధింపులకు గురి చేశారని ఫిర్యాదు చేయించి న తల్లి తల్లిదండ్రుల ఆలోచన అర్థం కాకుండా ఉందనే చెప్పవచ్చు.చనువుగా ఉన్నన్నాలు బాగానే ఉన్నారు ఏవైనరాజకీయ శక్తులు వీరి విషయం లో ఆర్థిక భరోసా ఇచ్చి బండి సంజయ్ రాజకీయ ఉన్నతిని ప్రజాదరణను నాశనం చేయడానికి ఒక అస్త్రం ఆయుధంగా వాడుకున్నారేమో అనే భావన కూడా వినవస్తున్న ధీ ఏదేమి అయినప్పటికీ ఎన్నో ప్రజా సమస్యలతో రాష్ట్రం సతమతమౌతుంటే ప్రభుత్వం పాలకులు రాజకీయ ప్రబుద్ధులు హక్కుల సాధన సురులు మీడియా ఇంతగా ప్రచారం చేయడం సమాజ హితం కాదేమో ఒక సారి మేధావులు విజ్ఞులు ఆలోచిస్తారని ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు మైనర్స్ లైంగిక వేధింపులకు సంబంధించిన విషయాలు సమాజం దృష్టికి పతాక స్థాయిలో ప్రచారం చేయకుండా సర్కార్ ఒ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి అందులోను రక్షణాధికారులుగా మనసున్న సమాజ హితికై పాటు పడే మహిళా అధికారులను నియమిస్తే ఫలితాలు వేరుగా ఉంటాయి.

అశ్లీలతలను పెంచే దృశ్య శ్రవణ నాటక నవలలను నిషేధించాలి మత్తు మాదక ద్రవ్యాల అమ్మకాలను జరగకుండా చూడాలి నియమ నిబంధనలు విధి విధానాలను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా నడుస్తున్న బార్లు పబ్బులు లాడ్జీలు గెస్ట్ హౌస్ ఫామ్ హౌస్ ల కు మైనర్స్ కి ప్రవేశం నిషేధించడం వల్ల కూడా అనర్థాలు అసాంఘిక కార్యక్రమాల కు చెక్ పెట్టడం సులభం ఔతుంది.రెండు చేతులు గట్టిగా కొడితేనే సప్పుడో స్తుంది ఇద్దరు మనస్పూర్తిగా కోరుకుంటనే ఏదైనా సాధ్యం ఔతుంది వారు మేజర్ ఐన మైనర్ ఐన

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి:అదనపు కలెక్టర్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే18 ప్రతినిధి ఈ.వద్మారావు కాపు:

ఈ రోజు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ (డి.ఎం.),జిల్లా సివిల్ సప్లైస్ అధికారి(డీసీఎస్ఓ),డీఆర్డీఓ,డీఎంఓ, డీఎల్ఎంఓ,డీసీఓ మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.జిల్లాలో సుమారు 40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని అంచనా వేసి,దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 37 పీపీసీ (పాడి కొనుగోలు కేంద్రాలు) ప్రారంభించగా,వాటి ద్వారా 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబడింది.దీనికి సంబంధించి రైతుల ఖాతాల్లో సుమారు రూ.6 కోట్లు జమ చేయడం జరిగింది.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జిల్లాలోని అన్ని శాఖల అధికారులు



క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి,అక్కడ ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.రైస్ మిల్లర్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని,ఎలాంటి నాణ్యత కోతలు (తరుగు) విధించకుండా ధాన్యాన్ని స్వీకరించాలని సూచించారు.అలాగే మిల్లుల వద్ద ఏ వాహనం కూడా ఒక రోజు కంటే ఎక్కువ కాలం నిల్వ ఉండకూడదని హెచ్చరించారు.ఈ విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు గమనించినట్లయితే సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఏఈఓలు ధాన్యం నాణ్యతను సక్రమంగా ధృవీకరించి,ధృవీకరణ అనంతరం ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రవాణా కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలని హెచ్చరించారు. అలాగే డీఎల్ఎంఓ గారు వెయ్‌బ్రిడ్జ్‌లను తనిఖీ చేసి,అన్ని ప్రాంతాల్లో తూకం ఒకే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమస్యాత్మక కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ కోసం అదనపు కలెక్టర్ డ ఈఓఈడి (రెవెన్యూ) జిల్లా అధికారులకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించారు.

# ప్రజావాణికి 92 ఫిర్యాదులు -- తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే18 ప్రతినిధి ఈ.వద్మారావు కాపు:

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 92 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా నిరంతరం పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. శాఖల వారీగా చూస్తే రెవెన్యూ శాఖకు 32, ఇతర శాఖలకు 60 ఫిర్యాదులు వచ్చి మొత్తం 92 దరఖాస్తులు నమోదయ్యాయి. అనంతరం కలెక్టర్ జనాభా గణన-2027 కార్యక్రమంపై మాట్లాడారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి గణన ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిగా,ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎలాంటి



పొరపాట్లు లేకుండా సర్వేను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని,ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి సహకారం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), జిల్లా రెవెన్యూ అధికారి శారదతో పాటు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ ముందు ఎంఎల్ఏ వివేకానంద ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా

తెహెల్కా హైదరాబాద్:

పలు రిజర్వాయర్లు కట్టి ప్రతి మహిళ నీటికష్టాన్ని తీర్చిన మహనీయుడు కేసీఆర్ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. ప్రతికాలనీ, బస్తీలో తీవ్ర నీటి ఎద్దడి ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి గాలి మోటర్ లో తిరిగి గాలి మాటలు మాట్లాడంలో మాత్రం ప్రెజర్ ఉందని ఎద్దేవా చేశారు. ఫ్యూచర్ లేని సిటీకి ఫ్యూచర్ గురించి మాట్లాడడంపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలకు మంచి చేయడంలో లేదని విమర్శించారు. గాలిమోటర్ లో మూటలతో ఢిల్లీ కి పోవుడు కాదు. రిజర్వాయర్ల చుట్టూ తిరిగి ప్రజల నీటి దప్పిక తీర్చాలని



మండిపడ్డారు. నీటి ట్యాంకర్ల దందాకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందన్నారు. ఇప్పటికైనా రేవంత్



సర్కార్ కళ్లు తెరవకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ మెడలు వంచి నీటి సమస్య పరిష్కారం వరకు పోరాటం ఆగదని వివేకానంద హెచ్చరించారు.

# దేశవ్యాప్తంగా 20వ తేదీన మెడికల్ షాపుల బంద్

-మంత్రాలయం కెమిస్ట్ ఆధ్వర్యంలో తహసీల్దార్కు వినతి పత్రం అందజేత

మంత్రాలయం తెహెల్కా న్యూస్(మే 18):

ఎమ్మిగనూరు కెమిస్ట్ మెడికల్ అసోసియేషన్ సూచన మేరకు మంత్రాలయంలోని కెమిస్ట్ సోదరులు ఆధ్వర్యంలో తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఉద్యమంలో భాగంగా ఈనెల 20 తేదీన దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులు బంద్ పాల్గొనడం జరుగుతుంది అని, ఈ ఉద్యమం కేవలం వ్యాపారాన్ని కాపాడే పోరాటం మాత్రమే కాదు,కోట్లాది పౌరుల ఆరోగ్య భద్రతను,ఔషధాల స్వచ్ఛత మరియు సరైన పంపిణీని,రోగి గోప్యతను, మరియు దేశంలో నియంత్రిత మరియు జవాబుదారీతనంతో కూడిన ఔషధ పంపిణీ వ్యవస్థను పరిరక్షించడానికి చేపట్టిన ఒక జాతీయ ఉద్యమం. ప్రభుత్వం నుండి మాకు కేవలం మూడు ప్రధానమైన



మరియు సమర్థనీయమైన డిమాండ్లు మాత్రమే ఉన్నాయి.చట్టవిరుద్ధమైన మరియు అనియంత్రిత ఇ-ఫార్మసీ కార్యకలాపాలను ప్రోత్సహించే నోటిఫికేషన్ జి.ఎస్.ఆర్. 817(ఇ) తేదీ 28.08.2018ను తక్షణమే ఉపసంహరించుకోవాలి. 26.03.2020 నాటి డోర్ డెలివరీ నోటిఫికేషన్ జి.ఎస్.ఆర్.220(ఇ) ఉపసంహరించు కోవాలి. .పెద్ద కార్పొరేట్ ఇ-ఫార్మసీ కంపెనీలు అనుసరిస్తున్న అన్యాయమైన మరియు విధ్వంసకరమైన దోపిడీ ధరల విధానాలను తక్షణమే నిలిపివేయడం. దేశంలోని కెమిస్ట్ సంఘం కేవలం తమ హక్కుల కోసం మాత్రమే కాకుండా,రోగుల భద్రత కోసం మరియు భారతదేశ ఔషధ పంపిణీ వ్యవస్థ గౌరవం కోసం కూడా పోరాడుతోంది.తగిన నియంత్రణ మరియు పర్యవేక్షణ లేకుండా,అనియంత్రితంగా ఆన్‌లైన్‌లో మందులను అమ్మడం వల్ల నకిలీ మందులు,ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకం,రోగి డేటా దుర్వినియోగం మరియు అనియంత్రిత ఔషధ పంపిణీ వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతున్నాయి అని తెలియ జేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వెంకటేష్ శెట్టి, నర్సయ్య శెట్టి, సూర్యనారాయణ,కోటేశ్వర స్వామి,వీరేష్ శెట్టి, రెహమాన్ భాష,వంశీ కృష్ణ,గిరి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా పనిచేసే అధికారులను విమర్శించడం తగదు

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

జనగామ జిల్లాలో కొందరు బ్రోకర్లు అక్రమ దందాలు నడిపిస్తూ తమ పనులు జరగకపోవడంతోనే జిల్లా కలెక్టర్‌పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కేవీనల్ రెడ్డి మండిపడ్డారు. కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు. కొందరు స్వప్రయోజనాల కోసం అధికారులను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు సమావేశాలు నిర్వహిస్తూ వినతులు స్వీకరిస్తున్నారు నిజాయితీగా పనిచేసే అధికారులను విమర్శించడం తగదని కె వి ఎల్ ఎన్ రెడ్డి స్పష్టం చేశారు



ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి తోకల హరీష్, బింగి రమేష్, డాక్టర్ వెంకటేశ్వర్లు,సందీప్, వల్లాల వెంకట్, చందు తదితరులు పాల్గొన్నారు


బంగారం ధరలు

manepally® Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store

GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,56,220 | 10gms |
| 22 kt | ₹ | 1,43,200 | 10gms |
| SILVER | ₹ | 3,00,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి




మంత్రాలయం తెహెల్కా న్యూస్(మే 18) : -

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి డిమాండ్ చేశారు. వైకాపా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర సర్కిల్ లో బైటాయించి నిరసన వ్యక్తం చేసి అక్కడి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి ధర్నా చేపట్టి తహసీల్దార్ రమాదేవి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరిగిన పెట్రోల్, డీజీల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ పెట్రోల్ డీజీల్ ధరలని పెంచమని, అవసరమైతే తగ్గిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక దేశంలో అన్ని రాష్ట్రాలకంటే ఏపీ లోనే అత్యధికంగా పెట్రోల్, డీజీల్ ధరలు ఉన్నాయన్నారు. ధరలు తగ్గించకుంటే భారీ ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన చేపట్టారు

## నీ కోసం చంచల్ గూడా జైలు వేచి చూస్తుంది



Mahaa News వంశీ ఈసారి నిన్ను బండి సంజయ్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కాపాడలేరు. తన కుటుంబం గురించి అసభ్యకరంగా పోల్ పెట్టిన Mahaa News వంశీపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం చంద్రబాబు, రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి లాంటి వాళ్ల కుటుంబం గురించి ఇలాగే పోల్స్ పెడతావా? బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

## .సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు: ఎస్సై చింతకాని

తేహెల్కా న్యూస్(మే 18) :



రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దుల్లో బాస్వపురం రోడ్డు చెక్ పోస్టులో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. ముఖ్యంగా అక్రమ పశు రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప, ఏ పరిస్థితుల్లోనూ నిందితులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు.

తెహల్కా
మంగళవారం ,19 మే, 2026

# కేరళంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

-కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణ స్వీకారం
-కేబినెట్ లో కొలువుతీరిన పలువురు మంత్రులు

తేహెల్క న్యూస్:



నూతన నాయకత్వంలో రాష్ట్రం సరికొత్త అభివృద్ధిని సాధించాలన్న పవన్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేరళ నూతన ప్రభుత్వానికి సోషల్ మీడియా వేదికగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేరళ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వీడీ సతీశన్‌కు, అలాగే ఆయనతో పాటు మంత్రివర్గంలో కొలువుదీరిన మంత్రులందరికీ అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కేరళంలో కొలువుదీరిన నూతన ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పారదర్శకమైన, ప్రగతిశీలమైన సుపరిపాలనను అందిస్తూ కేరళంను మరింత అభ్యుదయ పథంలోకి తీసుకెళ్లాలని కోరారు. 'దేవుని సొంత దేశం'గా ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఖ్యాతి గడించిన కేరళం రాష్ట్రం, ఈ నూతన నాయకత్వంలో సరికొత్త అభివృద్ధిని, అపార సుసంపన్నతను సాధించాలంటూ పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిరుపతి స్పెషల్ సబ్ జైల్లో అనిత ఆకస్మిక తనిఖీలు

-ఖైదీలకు కల్పిస్తున్న వసతులు, భద్రత గురించి తెలుసుకున్న అనిత
-జైళ్లు అనేవి కేవలం శిక్షా కేంద్రాలు మాత్రమే కాదని వ్యాఖ్య
-జైళ్ల శాఖలో త్వరలోనే పూర్తి స్థాయి ప్రక్షాళన చేపడతామని వెల్లడి

తేహెల్క న్యూస్:



ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఈ ఉదయం తిరుపతిలోని స్పెషల్ సబ్ జైల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతులు, భద్రతా ప్రమాణాల గురించి ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హోం మంత్రి, జైళ్లు అనేవి శిక్షా కేంద్రాలు మాత్రమే కాదని, ఖైదీల్లో సత్ప్రవర్తన, పరివర్తన తీసుకురావడమే వాటి ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో తిరుపతి సబ్ జైలు ఎదుర్కొంటున్న స్థలాభావ సమస్య ప్రధానంగా తెరపైకి వచ్చింది. ప్రస్తుతం కేవలం 70 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న ఈ జైల్లో 120 మంది ఖైదీలు ఉండాల్సి ఉండగా, అంతకుమించి 140 మంది ఉన్నట్లు మంత్రి అనిత గుర్తించారు. ఈ నేపథ్యంలో జైలు సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రస్తుత స్థలాన్ని విస్తరించాలా లేదా సరికొత్తగా మరోచోట జైలు భవనాన్ని నిర్మించాలా అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఖైదీల భద్రత ప్రభుత్వ బాధ్యతని పేర్కొంటూనే, జైలు నుంచి పెరోల్‌పై బయటకు వచ్చే వారి కదలికలపై కూడా కఠిన నిఘా ఉంచుతున్నామని వెల్లడించారు. జైళ్ల శాఖలో త్వరలోనే పూర్తిస్థాయి ప్రక్షాళన చేపడతామని, ఖైదీలలో మార్పు తీసుకురావడంలో జైలు సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థను, శాంతిభద్రతలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా హోం మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. సమాజంలో సంచలనం సృష్టించిన కేసులను త్వరితగతిన విచారించి బాధితులకు న్యాయం చేయడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు విజయవంతంగా పనిచేస్తున్నాయని, అవసరమైతే మరిన్ని కోర్టులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. వీటితో పాటు నిరుద్యోగులకు మేలు చేకూరుస్తూ, త్వరలోనే విడుదల చేయబోయే జాబ్ క్యాలెండర్ ద్వారా పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి అనిత స్పష్టం చేశారు.

## చంద్రబాబు ప్రభుత్వం ఆర్టీసీని అమ్మేయడానికి చూస్తోంది: పేర్ని నాని

-రాష్ట్ర సంపద చంద్రబాబు, పవన్, లోకేశ్ చేతుల్లోకి వెళ్తోందన్న పేర్ని నాని
-రెండు సంవత్సరాల కాలంలో రూ. 3.50 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శ
-10 వేల ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామనడం సరైన నిర్ణయం కాదని వ్యాఖ్య

తేహెల్క న్యూస్:



కూటమి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, శాంతిభద్రతలపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఏకంగా 3.50 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులు చేసిందని ఆయన దుయ్యబట్టారు. కేవలం అప్పుల్లోనే కాకుండా... దేశంలోనే నేరాలు, నిరుద్యోగ రేటులో కూడా ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని విమర్శించారు. రాష్ట్ర సంపద అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, అధికార పార్టీ ఎమ్మెల్యేల చేతుల్లోకే వెళ్తోందని ఆయన ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, ఉద్యోగులకు భద్రత కల్పించడమే కాకుండా సంస్థను ఆదుకున్నామని ఆయన గుర్తుచేశారు. అయితే ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం అందుకు పూర్తి భిన్నంగా ఆర్టీసీని అమ్మేయడానికి చూస్తోందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నందుకే సంస్థ నష్టపోతోందనే నెపాన్ని వారిపై నెట్టి, ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ 'పీఎం ఈ-బస్ సేవ' కింద ఆర్టీసీలోని 10 వేల బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామనడం సరైన నిర్ణయం కాదని, ఇది సంస్థను నిర్వీర్యం చేసే ప్రక్రియలో భాగమేనని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజల ఆస్తులు సురక్షితంగా ఉండవని విమర్శించారు. గతంలో 2004 ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర రెడ్డి గనుక ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే, చంద్రబాబు ఆ కాలంలోనే ఆర్టీసీని పూర్తిగా అమ్మేసి ఉండేవారంటూ నాటి రాజకీయ పరిణామాలను పేర్ని నాని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# తెలంగాణను నక్సల్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దిన పోలీస్ అధికారులను సన్మానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

తెహల్కా జగదల్‌పూర్ (ఛత్తీస్‌గఢ్):





దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్ లో సోమవారం తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల లో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానించారు .తెలంగాణ రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీవీ ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు, మాజీ డీజీపీ బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ అండ్ గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ అండ్ మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. నక్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు. ఒక జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ- గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

-కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టీవీ సోమనాథన్

తెహల్కా హైదరాబాద్:





కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ- గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాలలో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సీఎస్ కె. రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానంపై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, శీకాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్ప్ సీఈఓ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపత్రికలు, డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు పెంచాలి సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ కు టీబ్ల్యూజేఎఫ్ వినతి



రాష్ట్రవ్యాప్తంగా చిన్న పత్రికలకు ప్రింటింగ్ ఎడిషన్ల వారీగా అక్రిడిటేషన్ కార్డులు పెంచాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే డెస్క్ జర్నలిస్టులకు ప్రింటింగ్ ఎడిషన్లతోపాటు జిల్లా కేంద్రాల్లో కూడా అక్రిడిటేషన్లు కేటాయించాలని సూచించింది. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్లో 'రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ జి ముకుందరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్ల హెల్త్ కార్డులపై సుదీర్ఘంగా చర్చించారు. చిన్న పత్రికలకు సంబంధించి ఉమ్మడి జిల్లాల వారీగా పబ్లికేషన్ కేంద్రాల్లో నియోజకవర్గానికి రెండు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ఈవిషయమై జర్నలిస్టు సంఘాలతో జరిగిన సమావేశంలో రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రం సమర్పించినట్టు గుర్తు చేశారు. ఈ మేరకు చిన్నపత్రికలకు సహకరించాలని సూచించారు. అలాగే అక్రిడిటేషన్ల జీవోలను సవరించి చిన్నపత్రికలకు అక్రిడిటేషన్లు జారీచేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుండగా డెస్క్ జర్నలిస్టులకు సంబంధించి అదనంగా కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రింటింగ్ కేంద్రాలతోపాటు జిల్లాల కేంద్రాల్లో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ కార్డులు కేటాయించాలని స్పెషల్ కమిషనరు విన్నవించారు. ఈ మేరకు డెస్క్ జర్నలిస్టుల విధులు, వారు ఎక్కడెక్కడి నుంచి బాధ్యతలు నిర్వర్తిస్తారో ఆయన దృష్టికి తెచ్చారు. అలాగే రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ సమావేశాలకు కార్మిక శాఖ గుర్తించి, ఇచ్చిన ఆదేశాల ప్రకారం యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య నేతృత్వంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)నే కోర్టు తీర్పు వచ్చేవరకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవాలని కోరారు. ఈ మేరకు సమస్యల పరిష్కారానికి స్పెషల్ కమిషనర్ హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఈ చంద్రశేఖర్, గండ్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## దేశంలో చమురు కొరత లేదు.. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయి: కేంద్రం

భారత్‌లో కేవలం తొమ్మిదిన్నర రోజులకు సరిపడా చమురు నిల్వలు మాత్రమే ఉన్నాయంటూ వస్తున్న వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. దేశంలో చమురు కొరత అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై కేంద్రం స్పష్టతనిచ్చింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కొందరు ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని, వీటిని ప్రజలెవరూ నమ్మవద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం స్పష్టం చేసింది. అమెరికా మినహాయింపు గడువు ముగిసినప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగుతాయని స్పష్టం చేసింది. 'రష్యా చమురుపై అమెరికా ఆంక్షల సమయంలో కూడా భారత్ అక్కడి నుంచి కొనుగోలు చేసింది. ఆంక్షలు సడలించినపుడూ కొనుగోళ్లు చేశాం. ఇకపై కూడా ఆ కొనుగోళ్లు కొనసాగుతాయి. చమురును ఏ దేశం నుంచి కొనాలనే నిర్ణయం పూర్తిగా మన వాణిజ్య ప్రయోజనాలపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా చమురుపై అమెరికా ఆంక్షలు ఉన్నా, లేకపోయినా మన కొనుగోళ్లు కొనసాగుతాయి' అని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ



స్పష్టం చేశారు . సరఫరా లోటు లేకుండా దేశ అవసరాలను తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సుజాత శర్మ తెలిపారు . ప్రస్తుతం దేశంలో ముడి చమురు కొరత లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ రష్యా చమురుపై అమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేసిన సంగతి తెలిసిందే. ఆ గడువు మే 17వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు సరఫరా ఆగిపోతుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం స్పష్టతనిచ్చింది.

## ఉదయం నష్టాల నుంచి కోలుకున్న సూచీలు.. సెన్సెక్స్‌కు స్వల్ప లాభాలు..




ఉదయం భారీ నష్టాల్లో కొనసాగిన దేశీయ సూచీలు మధ్యాహ్నం తర్వాత కోలుకున్నాయి. కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం సూచీలకు కలిసి వచ్చింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపిస్తున్నాయనే వార్తల వల్ల కూడా సూచీలు కోలుకున్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో రోజును ముగించాయి. అయితే బ్యాంకింగ్ సెక్టార్ మాత్రం నష్టాలతోనే రోజును ముగించింది. గత సెషన్ ముగింపు (75,237)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు వెళ్లింది. అయితే మధ్యాహ్నం తర్వాత సూచీలు కోలుకున్నాయి. ఇంట్రాడే కనిష్ఠంతో పోల్చుకుంటే సెన్సెక్స్ ఒక దశలో 1400 పాయింట్లు పైకి వచ్చింది. చివరకు సెన్సెక్స్ 77 పాయింట్ల లాభంతో 75,315 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 6 పాయింట్ల లాభంతో 23,649 వద్ద స్థిరపడింది .సెన్సెక్స్, నిఫ్టీలో కోఫోర్జ్, పెర్సిస్టెంట్, ఒరాకిల్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, సోలార్ ఇండస్ట్రీస్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి (ఎష్ణుతీవ ఎఖతీఎవ్ అవషం). అంబర్ ఎంటర్‌ప్రైజెస్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, కొచిన్ షిప్‌యార్డ్, టీవీఎస్ మోటార్స్, యూనో మిండా మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 173 పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 93 పాయింట్లు నష్టపోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (96.35)గా ఉంది.

## నవంబరు వరకు హోర్ముజ్ గండం

న్యూఢిల్లీ: హోర్ముజ్ జలసంధి దిగ్బంధం ఇప్పట్లో ముగిసే సూచనలు కనిపించటం లేదని మూడీస్ రేటింగ్స్ ఒక నివేదికలో తెలిపింది. వచ్చే శరదృతువు (అక్టోబరు-నవంబరు) వరకు ఈ దిగ్బంధం కొనసాగే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో భారత్‌తో పాటు అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్ర సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ప్రధాన దేశాల జీడీపీ వృద్ధి రేటు కూడా 0.2 శాతం నుంచి 0.8 శాతం తగ్గే ప్రమాదం ఉందని అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27) భారత జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 6 శాతానికి కుదించింది. గత ఆర్థిక సంవత్సరం 3.5 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక




సంవత్సరంలో 4.5 శాతానికి ఎగబాకే ప్రమాదం ఉందని తెలిపింది. దీంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ)కి ద్రవ్య పరపతి విధాన రూపకల్పన కూడా కష్టమవుతుందని మూడీస్ అంచనా వేసింది.

**ద్వైపాక్షిక చర్చలతో..**

అయితే ఈ సమస్య నుంచి బయటపడేందుకు భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా దేశాలు ద్వైపాక్షిక చర్చల ద్వారా హోర్ముజ్ జలసం ధిని తెరిచేలా ఒప్పించుకునే అవకాశం ఉందని మూడీస్ తెలిపింది. మార్చి నుంచి ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో ఆ ప్రాంతం నుంచి జరిగే 90 శాతం నౌకా రవాణ ఆగిపోయిన విషయాన్ని గుర్తు చేసింది. భారత్ దిగుమతి చేసుకునే ముడి చమురులో 46 శాతం హోర్ముజ్ జలసంధి ద్వారానే వస్తున్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. హోర్ముజ్ జలసంధిని తెరిచే వరకు బ్యారల్ బ్రెంట్ రకం ముడి చమురు ధర 90 నుంచి 110 డాలర్ల మధ్య ట్రేడయ్యే అవకాశం ఉందని మూడీస్ రేటింగ్స్ అంచనా వేసింది.

## రిటైర్‌మెంట్ వార్తల వేళ.. చెన్నైలో ఎన్‌ఎస్‌జీ కమాండోలతో ధోని

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. ఈ సీజన్‌లో చెన్నై హోం గ్రౌండ్ చెపాక్‌లో ఇదే సీఎస్కే ఆఖరి మ్యాచ్. ఈ సీజన్‌లో గాయం కారణంగా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోని.. నేడు బరిలోకి దిగనున్నట్లు సమాచారం. సన్‌రైజర్స్‌పై ఆడి రిటైర్‌మెంట్ ప్రకటించనున్నట్లు వార్తలు వస్తున్న వేళ.. ధోనికి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మైదానంలో హెలికాప్టర్ షాట్లతో అభిమానులను అలరించే తలా.. విభిన్న రూపంలో కనిపించాడు. క్రికెట్ కిట్‌ను పక్కన పెట్టి చెన్నైలోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్(ఎన్‌ఎస్‌జీ) ప్రాంతీయ కేంద్రాన్ని సందర్శించాడు. అక్కడ కమాండోలతో కలిసి షూటింగ్ డ్రిల్స్‌లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్‌లో తలా పునరాగమనం చేస్తే చూడాలని అభిమానులు నిరీక్షిస్తోన్న సమయంలో.. ఎన్‌ఎస్‌జీ హబ్‌ను ధోని సందర్శించడం ఆసక్తి రేకెత్తిస్తోంది. అక్కడ కమాండోలతో సరదాగా ముచ్చటించాడు. వారి




ఫిట్‌నెస్, శిక్షణ విధానాల గురించి ఆరా తీశాడు. తన సరదా వ్యాఖ్యలతో అక్కడి సిబ్బందిని నవ్వుల్లో ముంచెత్తాడు. తనను చూపిస్తూ.. 'నేను ఫిట్‌గా కనిపిస్తున్నానా?' అని ప్రశ్నించడంతో అక్కడున్న కమాండోలు చిరునవ్వులు చిందించారు. కాగా 2011 వన్డే ప్రపంచ కప్ విజయం తర్వాత ధోనికి భారత టెరిటోరియల్ ఆర్మీ పారాచూట్ రెజిమెంట్‌లో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా లభించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత జమ్ము కశ్మీర్‌లో పలు శిక్షణ కార్యక్రమాల్లో కూడా ధోని పాల్గొన్నాడు.

## వైభవ్ సూర్యవంశీ నా కంటే గొప్ప ప్లేయర్: ఆర్‌ఆర్ కోచ్ సంగక్కర

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనలు చేస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్ వరుస ఓటములు చవి చూస్తున్నా.. వైభవ్ మాత్రం బ్యాటింగ్‌లో ఔరా అనిపిస్తున్నాడు. 15 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లో రికార్డులు కొల్లగొడుతున్నాడు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్, శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర.. వైభవ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. సూర్యవంశీ తన కంటే మెరుగైన బ్యాటర్ అని పేర్కొన్నాడు. 'వైభవ్‌కు క్రికెట్ అంటే చాలా ఆసక్తి. ప్రాక్టీస్ సమయంలో అతడితో నేను ఎక్కువగా మాట్లాడను. రిలాక్స్‌గా ఉండి బ్యాటింగ్ చేయడమే అతడికి అవసరం. నేను మాట్లాడాల్సి వస్తే క్రికెట్ గురించే ఎక్కువ చర్చలు ఉంటాయి. వైభవ్‌కు పక్కనే ఉండి తండ్రిలా మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం లేదు. ఆటలో కొన్ని మెలుకువలు చెప్తే సరిపోతుంది. బౌలర్లు ఎలా బంతులు వేయొచ్చు? షార్ట్ బాల్స్, స్వింగ్ యార్కర్లను ఎలా ఎదుర్కోవాలి? ఇలాంటి వాటి గురించి వైభవ్‌తో మ్యాచ్‌కు ముందే చర్చిస్తాం. అయితే ఎలా బ్యాటింగ్ చేయాలనుకున్నా.. తన మీద తాను పూర్తి నమ్మకంగా ఉండాలని చెప్తాం. గంటల తరబడి




బ్యాటింగ్ చేయడానికి వైభవ్ ఇష్టపడతాడు. అతడు కేవలం బంతి వస్తే బలంగా కొట్టే ప్లేయర్ కాదు. పిచ్ పరిస్థితులను కూడా అర్థం చేసుకుని ఆడే ఆటగాడు' అని సంగక్కర తెలిపాడు.

# స్పోర్ట్స్

## ధోని ఆడతాడని అనుకోవడం లేదు: సునీల్ గావస్కర్




ఇంటర్నెట్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కీలక దశకు చేరుకుంది. దీంతో ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. 12 మ్యాచుల్లో ఆరు విజయాలు సాధించిన సీఎస్కే.. మిగిలిన రెండు మ్యాచుల్లోనూ గెలిస్తే నాకౌట్‌కు చేరుకోవచ్చు. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు చెపాక్ స్టేడియం వేదికగా సోమవారం తలపడనున్నాయి. ఈ సీజన్‌లో చెన్నైకి ఇదే ఆఖరి హోం గ్రౌండ్ మ్యాచ్. దీంతో సీఎస్కే స్టార్ ప్లేయర్ ఎంఎస్ ధోని ఈ మ్యాచ్‌లో ఆడనున్నాడంటూ ప్రచారం జరుగుతోంది. ఇక్కడే రిటైర్‌మెంట్ ఇచ్చేస్తాడని వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా దిగ్గజం సునీల్ గావస్కర్ ధోని ఆడటంపై స్పందించాడు. 'కండరాల గాయం కారణంగా ఈ ఐపీఎల్ సీజన్‌లో ధోని ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ధోని పునరాగమనం చాలా కష్టమైంది. అతడు దాదాపు ఏడాది నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. సీఎస్కే ప్లే ఆఫ్స్‌కు వెళ్లాలంటే సన్‌రైజర్స్‌పై గెలిచి తీరాల్సిందే. ఇలాంటి కీలక సమయంలో ఫిట్‌నెస్ లేని ఒక ఆటగాడిని జట్టులోకి తీసుకోవడం చాలా రిస్క్. అతడు గంటల తరబడి ప్రాక్టీస్ చేస్తున్నాడు. కానీ రియల్ టైమ్ గేమ్ ఆడలేదు. ఇలాంటి ముఖ్యమైన మ్యాచ్‌లో సీఎస్కే జట్టు కూర్పును మార్చి ధోని మైదానంలోకి దిగుతాడని నేను అనుకోవడం లేదు. అభిమానిగా నేను కూడా ధోని ఆడాలని కోరుకుంటా. అతడు మైదానంలోకి దిగితే ఎవరికి మాత్రం చూడాలని ఉండదు! కానీ అతడు తన గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకున్నట్లు అనిపించడం లేదు. సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో ధోని ఆడకపోవడమే మంచిది. కానీ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నిజమై.. అతడు బరిలోకి దిగితే మాత్రం అందరికీ సర్‌ప్రైజ్ అవుతుంది' అని గావస్కర్ వెల్లడించాడు.

## సల్మాన్ షర్ట్‌లెస్ ఫొటోకు ఫ్యాన్స్ ఫిదా... ఆ క్యాప్షన్ ఆంతర్యమేంటి?



షర్ట్‌లెస్ ఫొటోతో పాటు తాత్వికమైన క్యాప్షన్ పోస్ట్ చేసిన సల్మాన్ ఖాన్ 'ఒంటరితనం', 'ఏకాకితనం' మధ్య తేడాను వివరిస్తూ పెట్టిన పోస్ట్ వైరల్ సల్మాన్ పోస్ట్‌పై స్పందించిన మాజీ హీరోయిన్ స్నేహా ఉల్లాల్, ఇలియా వంతూర్ తనకు స్క్రిప్టులు చదివే అలవాటు లేదని ఇటీవల వెల్లడించిన సల్మాన్ త్వరలో 'మాతృభూమి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న కండల వీరుడు బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టివ్‌గా ఉంటారు. తన సినిమాల అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంటారు. తాజాగా ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక పోస్ట్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తనదైన శైలిలో షర్ట్‌లెస్ ఫొటోను షేర్ చేసిన సల్మాన్, దానికి జత చేసిన తాత్వికమైన క్యాప్షన్ అందరినీ ఆలోచింపజేస్తోంది. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్‌గా మారింది. డిమ్ లైటింగ్‌లో ఉన్న గదిలో సోఫాపై పడుకుని ఉన్న షర్ట్‌లెస్ ఫొటోను పంచుకున్న సల్మాన్ ఖాన్, తన ఫిట్‌నెస్‌ను మరోసారి ప్రదర్శించారు. అయితే, ఈసారి అందరి దృష్టిని ఆకర్షించింది ఆయన రాసిన క్యాప్షన్. "ఒంటరిగా ఉండటానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి 'అలోన్' (ఒంటరితనం), రెండోది 'లోన్లీ' (ఏకాకితనం). 'అలోన్'గా ఉండటం అనేది మన ఇష్టపూర్వక ఎంపిక. కానీ, ఎవరూ మనతో ఉండటానికి ఇష్టపడనప్పుడు వచ్చేది 'లోన్లీ'నెస్... ఇక దీని తర్వాత ఏం చేయాలో మీరే ఆలోచించుకోండి" అంటూ ఆయన రాసుకొచ్చారు. ఈ క్రిప్టిక్ పోస్ట్ వెనుక ఆంతర్యం ఏంటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సల్మాన్ పోస్ట్‌పై సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి పెద్ద ఎత్తున స్పందనలు వస్తున్నాయి. 2005లో ఆయనతో 'లక్కీ' చిత్రంలో నటించిన హీరోయిన్ స్నేహా ఉల్లాల్ స్పందిస్తూ, "ఓరి దేవుడా ఆది... 'లక్కీ' సినిమా టైమ్‌లో ఇవన్నీ ఎందుకు చేయలేదు?" అని సరదాగా కామెంట్ చేశారు. ఆ చిత్రంలో సల్మాన్ పాత్ర పేరు ఆదిత్య శ్రేష్ఠి (ఆది). ఇక, సల్మాన్ సన్నిహితురాలు ఇలియా వంతూర్ ఫైర్ ఎమోజీలతో తన స్పందనను తెలియజేసింది. వీరితో పాటు కొరియోగ్రాఫర్ రెమో డిసౌజా, నటులు వత్సల్ సేత్, అనితా హస్సానందాని కూడా ఫైర్ ఎమోజీలను పోస్ట్ చేశారు. "వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే", "ఇక మాకు నిద్ర ఎలా వస్తుంది?" అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సల్మాన్, తాను తన జీవితంలో ఇప్పటివరకు ఏ స్క్రిప్టునూ పూర్తిగా చదవలేదని, కేవలం కథను వింటానని చెప్పడం గమనార్హం. 'రాజా శివాజీ' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన సల్మాన్, త్వరలో 'మాతృభూమి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# మలయాళ సినిమాలో 'మారి'గా సునీల్... 'కట్టలన్'లో పవర్ ఫుల్ రోల్


**మలయాళ పాన్ ఇండియా చిత్రం 'కట్టలన్'లో సునీల్**
**ఈ సినిమాలో 'మారి' అనే కీలక పాత్రలో నటిస్తున్న సునీల్**
**అంటోనీ వర్గీస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి పాల్ జార్జ్ దర్శకుడు**
**మే 28న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల**
**కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీత దర్శకత్వం**




టాలీవుడ్ నటుడు సునీల్ మరో పాన్ ఇండియా చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. మలయాళంలో ఆంటోనీ వర్గీస్ హీరోగా, పాల్ జార్జ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కట్టలన్'లో సునీల్ 'మారి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ క్యూబ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సునీల్ క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రం మే 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు ప్రకటించింది. 'వేటకు సిద్ధంగా ఉండండి' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల ఇదే చిత్రం నుంచి తమిళ నటి దుషారా విజయన్ 'లూసీ' అనే పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరితో పాటు కబీర్ దుహాన్ సింగ్ 'ఎడ్డీ'గా, పార్థ్ తివారీ 'రాబీ'గా నటిస్తున్నారు. ముఖ్యంగా 'పుష్ప' చిత్రంలో 'మొగిలేసు' పాత్రతో గుర్తింపు తెచ్చుకున్న రాజ్ తిరందాసు 'మారి 95' అనే పాత్రలో కనిపించనుండటం విశేషం. ఈ చిత్రానికి తొలుత 'కాంతార 2' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్‌ను సంగీత దర్శకుడిగా ప్రకటించినా, ఆ తర్వాత అనూహ్యంగా 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్‌ను తీసుకున్నారు. ఈ మార్పు సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే 'కట్టలన్' షూటింగ్ పూర్తయినట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. వాస్తవానికి మే 14న విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాలతో విడుదల తేదీని మే 28కి మార్చారు. గతంలో ఈ చిత్ర నిర్మాణ సంస్థ షూటింగ్ సమయంలో జరిగిన ఓ కారు ప్రమాదానికి సంబంధించిన వీడియోను విడుదల చేసి, ప్రాణాలకు తెగించి పనిచేసే స్టంట్‌మెన్‌ల ధైర్యానికి నివాళులర్పించడం అందరి ప్రశంసలు అందుకుంది. బ్లాక్‌బస్టర్ 'మార్కో' చిత్ర నిర్మాత షరీఫ్ మహమ్మద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాల్ జార్జ్, జాబీ వర్గీస్, జెరో జాకబ్ కలిసి ఈ చిత్రానికి కథ అందించారు. ఆంటోనీ వర్గీస్‌కు జోడీగా రాజిషా విజయన్ నటిస్తుండగా, రాపర్ బేబీ జీన్, జగదీష్, సిద్ధిఖ్ వంటి ప్రముఖులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రెనాడైవ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, షమీర్ మహమ్మద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. భారీ తారాగణం, ప్రముఖ టెక్నీషియన్లతో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'పెద్ది' ట్రైలర్ వచ్చేసింది.. థియేటర్లలో మెగా జాతర ఖాయం!

**ముంబయిలో విడుదలైన 'పెద్ది' ట్రైలర్**
**జూన్ 4న గ్రాండ్ రిలీజ్**
**బుచ్చిబాబు మార్క్ టేకింగ్**
**రెహ్మాన్ మ్యూజిక్ అదుర్స్**
**చరణ్ చెప్పిన డైలాగ్స్ వైరల్**




గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ట్రైలర్ వచ్చేసింది. సోమవారం సాయంత్రం 4.05 గంటలకు ముంబయి వేదికగా గ్రాండ్‌గా విడుదలైంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్ చూస్తుంటే థియేటర్లలో మెగా జాతర ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా రామ్‌చరణ్ మేకోవర్, ఆయన నటన, డైలాగ్స్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా ఉన్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ నేపథ్యం ఉన్న స్పోర్ట్స్ డ్రామాను దర్శకుడు బుచ్చిబాబు ఎంత ఎమోషనల్‌గా తెరకెక్కించారో ట్రైలర్ స్పష్టం చేస్తోంది. చరణ్ గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి ఆటగాడిగా ఎదగడం గమనించొచ్చు. ఏఆర్ రెహ్మాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రత్నవేలు విజువల్స్ ట్రైలర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. రామ్‌చరణ్ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. "మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు. నేను పోరాడాను సారు..." ఈ డైలాగ్ సినిమాలోని చరణ్ క్యారెక్టర్ తీవ్రతను, పోరాటాన్ని తెలియజేస్తోంది. "మాటలతో కాదు.. ఆటతో బరిలో గెలిచే మగతనం ఎవరికి ఉందో రమ్మను" అనే డైలాగ్ మాస్ ఆడియన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. మొత్తంగా 'పెద్ది' ట్రైలర్ సినిమాపై అంచనాలను ఓ రేంజ్‌కు తీసుకెళ్లింది. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు మనసుకు హత్తుకునే ఎమోషన్స్ ఉన్న పక్కా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ మెటీరియల్‌లా ఇది కనిపిస్తోంది. జూన్ 4న థియేటర్లలో చరణ్ బాక్సాఫీస్ వేట ఎలా ఉండబోతుందో చూడాలి! వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ రాజ్ కుమార్, జగపతి బాబు, ఉపేంద్ర లిమయే, కృతిశెట్టి, దివ్యేందు శర్మ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# ఒంటరిగా ఉండేందుకు కూడా సిద్ధమే: సారా అలీ ఖాన్

**పెళ్లిపై అభిప్రాయాలను పంచుకున్న సారా**
**హడావుడిగా పెళ్లి చేసుకుని బాధపడటం వేస్ట్ అని వ్యాఖ్య**
**ఎవరికోసమో తనని తాను మార్చుకోబోనని వెల్లడి**

బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ సింగ్, వామికా గబ్బి, ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'పతి పత్నీ ఔర్ వో దో' ఇటీవల మే 15న విడుదలై, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతోంది. నేటితరం ప్రేమకథలు, ఆధునిక వైవాహిక బంధాల్లో ఎదురయ్యే ఆచరణాత్మక సమస్యలను ఈ సినిమాలో ఎంతో ఆసక్తికరంగా చూపించడంతో ప్రేక్షకులకు ఇది బాగా కనెక్ట్ అవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సారా అలీ ఖాన్ పెళ్లి బంధంపై తనకున్న ప్రాక్టికల్ ఆలోచనలను, తన వ్యక్తిగత అభిప్రాయాలను ఎంతో ఓపెన్‌గా పంచుకున్నారు. తన వ్యక్తిగత జీవితంలో, చుట్టుపక్కల కొన్ని పెళ్లి బంధాలు విఫలమై విడిపోవడాన్ని కళ్లారా చూసిన సారా, వివాహం అనే వ్యవస్థను కేవలం ఊహల్లో చూసి తేలిపోనని స్పష్టం చేశారు. మనం పెరిగిన వాతావరణం, మన చుట్టూ చూసే సంఘటనల నుంచే మన ఆలోచనలు పుడతాయని పేర్కొంటూ, హడావుడిగా పెళ్లి చేసుకుని బాధపడే కంటే కాస్త సమయం తీసుకుని సరైన వ్యక్తి దొరికే వరకు వేచి చూడటం ఎంతో ఉత్తమమని ఆమె అభిప్రాయపడ్డారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR,
EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com